# రావిశాస్త్రి సాహితి-II

## RAAVISASTRY SAAHITI -II

### "రాచకొండ విశ్వనాథశాస్త్రి సాహిత్య సమాలోచనం"

A Special issue on " RAAVI SASTRY's Literature "

INTERNATIONAL SEMINAR RESEARCH PAPERS HELD ON 29,30,31St JULY 2022

On the Occassion of Raavisastry's Centenary celebrations


29, 30, 31 జూలై 2022












సంపాదకుడు

డా॥ కె.వి.యన్.డి.వరప్రసాద్

తెలుగుశాఖాధిపతి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

# విషయ సూచిక


1. రావిశాస్త్రి సాహిత్య సమాలోచనం : కీలకోపన్యాసం - **ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు** 1-11
2. నూరేళ్ళ రావిశాస్త్రి - **రాచపాళెం చంద్రశేఖరరెడ్డి** 12-13
3. రావిశాస్త్రి సాహిత్య సమాలోచనం - **ఆచార్య విస్తాలి శంకరరావు** 14-25
4. రావిశాస్త్రి రచనల విశేషజ్ఞత - **ఆచార్య కొలకలూరి మధుజ్యోతి** 26-32
5. సాహిత్య న్యాయవాది రావిశాస్త్రి - **డా॥ ఎల్. విజయకృష్ణారెడ్డి (ఎల్వీకె)** 33-34
6. కథావిశ్వం - **ఆచార్య కోలవెన్ను మలయవాసిని** 35-36
7. విమర్శకుడుగా రావిశాస్త్రి - **ఆచార్య వెలమల సిమ్మన్న** 37-45
8. రావిశాస్త్రి కథానిక శిల్పవైశిష్ట్యం - **ఆచార్య శివుని రాజేశ్వరి** 46-48
9. మామిడిచెట్టు కథా నిర్మాణ శిల్పం-రావిశాస్త్రి - **ఆచార్య ఎం. రామనాథం నాయుడు** 49-54
10. రావిశాస్త్రి "పుణ్యం, మాయ" కథల్లో సమాజ చిత్రణ - **డా॥ రంకిరెడ్డి రామమోహనరావు** 55-57
11. శంఖుస్థాపన - **రాజకొండ ఉమాకుమార్ శాస్త్రి** 58-59
12. నూరేళ్ళ రావిశాస్త్రి - **శ్రీనివాస్ గూడూరు** 60-62
13. వాస్తవ జీవితానుభవపు అశ్రుకణం జరీ అంచు తెల్లచీర - **డా॥ మోగంటి సుధామయి** 63-66
14. రావిశాస్త్రి రచనా వైభవం - **డా॥ కె.వి.యన్.డి. వరప్రసాద్** 67-70
15. రావిశాస్త్రి గారి ఆరు సార కథల్లో 'మాయ' - **డా॥ లోపింటి గిరీష్ కుమార్** 71-73
16. రావిశాస్త్రి సృష్టించిన 'అల్పజీవి' - సుబ్బయ్య - **డా॥ పట్టపు శివకుమార్** 74-81
17. అన్యాయాలను అంతం చేసే "గోవులొస్తున్నాయి జాగ్రత్త"
    - **డా॥ సూరపరాజు వసంత కుమారి** 82-86
18. రావిశాస్త్రి ఆరు సారా కథలు-పోలీసు,
    న్యాయవ్యవస్థల పనితీరు సమాజంపై ప్రభావం - **డా॥ యస్. ఢిల్లీశ్వరరావు** 87-94
19. కథా 'సృష్టిలో' రావిశాస్త్రి - **డా॥ సుంకర గోపాలయ్య** 95-98
20. రావిశాస్త్రి - మామిడిచెట్టు కథా వైశిష్ట్యం - **డా॥ ఎం. లక్ష్మయ్య** 99-102
21. "మాయ" కథ - అనుశీలన - **డా॥ సి. చిన్నపాపమ్మ** 103-106
22. బలహీనవర్గాల ఐక్యతా సూత్రం - పిపీలికం - **డా॥ డి. శివరామకృష్ణ** 107-109
23. పాపం, మాయ, న్యాయం కథల - మహిళా పాత్రలు - **డా॥ కపిల భారతి** 110-112

 ISBN : 978–93–5777–746–9

# 20. రావిశాస్త్రి - మామిడిచెట్టుకథ వైశిష్ట్యం

డా॥ ఎం.లక్ష్మయ్య
తెలుగు ఉపన్యాసకులు
సి.ఎస్.ఎస్.ఆర్ & ఎస్.ఆర్.ఆర్.ఎం. డిగ్రీ & పి.జి కళాశాల
కమలాపురం, కడప జిల్లా
సెల్: 9492495437

రావిశాస్త్రి అసలు పేరు రాచకొండ విశ్వనాథ శాస్త్రి. అతడు 1922 సంవత్సరం జూలై 30 న సీతాలక్ష్మి, నారాయణమూర్తి దంపతులకు జన్మించాడు.రావిశాస్త్రి స్వగ్రామం అనకాపల్లి దగ్గర తుమ్మలపాల గ్రామం. తండ్రి న్యాయవాది కాబట్టి తానుకూడా న్యాయవాది కావాలనుకుంటాడు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి బి.ఎ ఆనర్స్ పట్టాపొందుతాడు. తర్వాత 1946 వ సంవత్సరంలో "న్యాయశాస్త్రం" లో కూడా పట్టానందుకున్నాడు. పితామహుడైన శ్రీరామమూర్తి దగ్గర న్యాయవాద వృత్తిలోని మెలకువలు నేర్చుకుని, తర్వాత సొంత ప్రాక్టీసు పెట్టుకుంటాడు. రావిశాస్త్రి వృత్తిరీత్యా న్యాయవాది. అతని కథల్లో కూడా న్యాయవాదే. సమాజంలో పై తరగతుల వారి అన్యాయాలకు, దౌర్జన్యాలకు గురై చిత్ర హింసలు పడుతున్న దీన, హీన ప్రజల తరపున అతని ప్రతి రచనలోను వక్తలా సాంఘిక, ఆర్థిక న్యాయం కోసం వాదించేవాడు. సమాజం అట్టడుగున జీవించేవారు,అనుక్షణం భయపడుతుండేవారి సమస్యలను, వాటి వలన కలిగే దు:ఖాన్ని సూటిగా గుండెల్లో గుచ్చుకునేలా వర్ణించాడు. పాఠకుల సానుభూతిని పొందగలిగిన ఏకైక ప్రతిభావంతుడు రావిశాస్త్రి. శ్రీకాకుళం, విశాఖపట్టణం మాండలికాలలో ఆ ప్రాంత అట్టడుగు వర్గాల స్థితిగతులను సొగసుగా, ప్రతిభావంతంగా పాఠకుల హృదయాలకు హత్తుకుపోయేలా రచనలు చేశాడు. గురజాడ అప్పారావు, శ్రీపాదల తర్వాత మాండలిక శైలిని ఆయనంత ఎక్కువగా వాడిన వారు లేరనడంలో అతిశయోక్తిలేదు. రావిశాస్త్రి కథాకథన పద్ధతి చాలా పదునైనదని చెప్పవచ్చు.

తెలుగు నవలా ప్రపంచంలో విజయవంతమైన ప్రయోగాత్మక నవలల్లో రావిశాస్త్రి రచించిన 'అల్పజీవి' మిక్కిలి ప్రసిద్ధి పొందింది. అది చైతన్య స్రవంతి ధోరణిలో వచ్చిన తొలి తెలుగు నవల. ఆంధ్రలో మద్యపాన నిషేద చట్టం తెచ్చిన అనేక విపరిణామాలను చిత్రిస్తూ అద్భుతంగా రాసిన ఆరు సారా కథలు తెలుగు కథా సాహిత్యంలో ఒక విప్లవాన్ని తెచ్చిందని చెప్పవచ్చు. అధికార గర్వానికి ధన మదంతోడైతే పైవర్గం వారు ఎలాంటి దుర్మార్గాలు చేయగలరో ఆయన నిజం నాటకంలో తెలియజేశాడు.రావిశాస్త్రి రచయితే కాక, నటుడు కూడా. అతడు రాసిన నిజం నాటకంలోను, గురజాడ కన్యాశుల్కం నాటకంలోను ఒక పాత్రను పోషించాడు. కన్యాశుల్కం నాటకం వంద ప్రదర్శనలు పూర్తిచేసుకుంది. అప్పట్లో అది బాగా జనాదరణపొందిందని చెప్పవచ్చు.

రావిశాస్త్రి పీడిత ప్రజల పక్షాన న్యాయం కోసం పోరాడి, విరసం వ్యవస్థాపకుల్లో ప్రముఖుడిగా నిలిచాడు. అన్యాయాలను ఎదిరించి నెలల తరబడి జైలుపాలయ్యాడు. 1983 సంవత్సరంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు కళాప్రపూర్ణ ను ప్రకటిస్తే దానిని తిరస్కరించాడు. 1966 లో తీసుకున్న కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును కూడా తిరిగి వెనక్కి ఇచ్చాడు. పతితులకోసం, చల్లారిన సంసారుల కోసం, చీకట్లు ముసిరిన బ్రతుకుల కోసం అవిశ్రాంతంగా పనిచేసి 1993 నవంబరు 10న తుది శ్వాస విడిచాడు.

 ISBN : 978–93–5777–746–9

రావిశాస్త్రి రాసిన కథలలో ' మామిడి చెట్టు కథ' వైశిష్ట్యాన్ని గురించి తెలియజేయడమే ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం . ఈ కథలో రావిశాస్త్రి ఒక పాత్రకుడిగా కూడా ఉంటాడు.

నీలమణి రెవెన్యూ శాఖలో తహశీల్దారుగా పదవీవిరమణ చేస్తాడు. పదవీవిరమణ డబ్బుతో ఐదువందల చదరపు గజాల స్థలం తీసుకొని, ఇల్లు నిర్మించి గృహ ప్రవేశం చేస్తాడు. ఆ ఇంటిలో కొంత భాగం బాడుగలకు ఇవ్వడం కోసం మూడు పోర్షన్లను కట్టిస్తాడు. రచయిత ఆ ఇంటిలో ఒక రూమును అద్దెకు తీసుకుంటాడు. ఆ ఇంటి ఆవరణలో ఒక మామిడిచెట్టు ఉంది. రావిశాస్త్రికి మామిడి చెట్టంటే మహా ఇష్టం. ఎక్కడ మామిడి చెట్టు ఉన్నా అక్కడ ఆ చెట్టును చూస్తూ దాని గాలిని ఆశ్వాదించడం అతనికి ఇష్టం. అతని అద్దె గది కిటికి తలుపులు తీయగానే ఎదురుగా మామిడి చెట్టు కనిపిస్తుంది. రోజు అలా చూస్తూ ఆనందించేవాడు.

పది సంవత్సరాల క్రితం అంటే రచయిత పదిహేనేళ్ళ వయసులో వారి ఊళ్ళో ఒక రోజు మధ్యాహ్నం ఊరవతల పొలాల అంచున ఆకాశంలో నల్లని మబ్బులు కంటికి ఇంపుగా, చల్లగా కనిపిస్తున్నాయి. అటు ఎండ మాత్రం పాదరసంలా తళతళ మెరిసిపోతూ గాలితోపాటు పొలాల మీదుగా పరిగెడుతోంది. ఊరిచివర నూతి పక్కన రచయిత లేత మామిడి మొక్కను చూస్తాడు. అది అత్తఆరింటికి వెళ్ళడానికి సిద్ధంగా ఉన్న ముగ్ధలా ఉంది. ఎండలో లేతగా బరువుగా కొంచెం జాలిగా కనిపిస్తోంది. ఎండకు వీచే గాలిలో అది అసహాయిగా కనిపించిందని మామిడిచెట్టును గురించి వర్ణిస్తాడు. అక్కడే ఒక అమ్మాయి నూతిలోనుంచి నీళ్ళు తోడుకుని తలమీద నీళ్ళ కుండతో ఎండలో ఒంటరిగా వెలుతోంది. ఆభరణాల్లేకపోయినా ఆమె ఒంటినిండా లేత శరీరం పట్టజాలనంత అందంగా ఉంది. కుండలోని నీళ్ళు కిందకు జారి, ఆమె జుట్టులో నుంచి నెమ్మదిగా జారి చెంపల్ని తాకుతున్నాయి. ఆనాటి ఎండలో అసహాయిగా అందంగా నిల్చున్న మామిడి మొక్క, నీళ్ళ కుండతో నడచివెలుతున్న పల్లె పిల్లా జ్ఞప్తికి వచ్చినప్పుడల్లా బ్రతుకులోని శ్రమా సౌందర్యం, కష్టం కమ్మదనం , బరువూ బాధ అన్నీ మర్చిపోయి మనస్సు అలా ప్రశాంతంగా ఉంటుందని చెబుతాడు.

అందుచేతనే నీలమణి గారు ఇంటి ముందు వైపు గది అద్దె నెలకి ఇరవై రూపాయలు చెప్పినా అది రచయితకు ఎక్కువ అనిపించినా అక్కడి మామిడి చెట్టును చూసి సరే అని ఒప్పేసుకుంటాడు. అంతకంటే చవగ్గా రెండు మూడు చోట్ల గదులు చూశాడు కాని అవి ఇరుగ్గానూ, కనుచూపు మేరలో ఏ మొక్క లేకుండా ఉండడంతో ఇక్కడి ఇల్లు ఒప్పుకుంటాడు.

నీలమణి అద్దె ఇంటిలో కిటికీలు రెండు వైపులా ఉన్నాయి. కుడివైపు కిటికి దగ్గర మామిడి చెట్టు కనిపిస్తుంది. ఎడమవైపు కిటికి దగ్గర నుండి చూస్తే రెండు పాదులు తప్ప ఇంకేవి కనిపించవు. మామిడి చెట్టులోనుంచే సూర్యుడు, చంద్రుడూ ఉదయించేవారు. దాని చివర్నే రాత్రి పూట చుక్కలు చిందేసేవి. ఆ చెట్టు కిందనే పగటివేళ ఎండా నీడా ఆడుకనేవి. దాని నీడనే వీధిలో ఓ ముసలమ్మ మొక్కజొన్న పొత్తులు అమ్ముకునేది. దానికొమ్మలపై చిలకల జంటలు వాలేవి.

పక్కింటివాళ్ళు లాంతరును మామిడి చెట్టు కొమ్మకు తగిలించి చెట్టు కింద రాత్రి పూట పేకాట ఆడుతున్నారు. ఇక్కడ బాగుందిరా అని ఒకాయన అన్నాడు. ఇన్నాళ్ళు కనిపెట్టలేకపోయాం అని ఒకాయన ప్రశ్నిస్తాడు. కాయలు తెంపడానికే గాని చెట్టుని మరోలా వాడుకోవడం తెలియదు నీలమణికి అని మరొకరు అంటారు. నీలమణి విన్నాడంటే నిన్ను, నన్ను తంతాడు. గట్టిగా మాట్లాడకండని పక్కింటాయన మిగతావారికి

 ISBN : 978–93–5777–746–9

చెబుతాడు. ఆకులన్ని వాడివి, కాయలన్ని వీడివి అని మరొకాయన పరిహాసంగా చెబుతాడు.రాత్రి మామిడి చెట్టు కింద వెలుతురు ఏంటని నీలమణి అర్ధరాత్రి బయటకు వచ్చి చూస్తాడు. పేకాటరాయుళ్ళను ఎవర్రా మాచెట్టు కింద ఏంటి ఈ పని అని అడుగుతాడు. వాళ్ళు మేము నీ ఇంట్లో ఆడలేదు రోడ్లో ఆడుతున్నాము. నీ చెట్టు రోడ్లోకి వచ్చింది. రోడ్డు నీది కాదని వాళ్ళు చెబుతారు. వారి మాటలను విన్న నీలమణి చేసేదేమీలేక ఇంట్లోకి వస్తాడు. మరుసటిరోజు రాత్రి వాళ్ళు దీపాన్ని చెట్టుకొమ్మకు కాకుండా ఒక టేబుల్‌పై పెట్టుకుని ఆడుతారు.

ఆ రోజు ఆదివారము కావడంతో రచయిత ఊరంతా తిరిగి మధ్యాహ్నం ఒంటిగంటకు తన గదికి వస్తాడు. అతడు వచ్చే సమయానికి వారి వీధిలో ఏదో గొడవ జరుగుతోంది. ఓ చింపిరిజుట్టు ముసలమ్మ ఎవర్నో తిడుతోంది. ఆ మాటలు వింటే చెవులు చిల్లులు పడతాయి. దగ్గరకు వెళ్లి చూడగా ఆమె మొక్కజొన్న పొత్తులు అమ్ముకునే ముసలామె. యుద్ధం అప్పుడప్పుడే ముగిసిందనీ, ముసలమ్మ విజయం పొందిందని, శత్రువు మాత్రం పిలక చిక్కకుండా పారిపోయాడని తెలుసుకుంటాడు. రచయిత ముసలామెను ఏమి జరిగటిందని అడుగుతాడు. ఆమె నీలమణి వల్ల అల్లరంతా వచ్చిందని చెబుతుంది. అతడేమన్నాడు అని అడగ్గా మామిడి చెట్టు కొమ్మలు వాడివంట ఆ చెట్టు కింద మొక్క జొన్నలు అమ్మకూడదంట. తాను రోడ్డులో అమ్ముతున్నాను చెట్టునీడ ఉందని ఇక్కడ బండిపెట్టుకున్నానని చెబుతుంది. రోడ్డు మీది నీడ కూడా నీలమణి అధీనంలోనే ఉందనడం రచయితకు నచ్చలేదు.

నీలమణి పోలీసు వారితో చెప్పి ముసలమ్మను చెట్టుకింది నుంచి పంపిస్తాడు. ఆ రోజు పోలీసు చెప్పిన ప్రకారం ముసలామె వెళ్లిపోతుంది. మరుసటిరోజు ఉదయం యధాప్రకారం చెట్టు కిందనే మొక్కజొన్న కంకులు అమ్ముతుంది. అప్పుడు నీలమణి ఆమెను చూసి పోలీసు స్టేషన్‌కు వెళ్లి పోలీసును అక్కడకు పిలుచుకొస్తాడు. ముసలామె పోలీసుతో రోజు ఒక మొక్కజొన్న కంకి ఇచ్చేట్లు ఒప్పందం చేసుకుంటుంది. పోలీసు అక్కడకు వచ్చి పాపం ముసలిది కదా బతుక్కోనీలే అని చెబుతాడు. అప్పుడు నీలమనికి అర్థం అయ్యింది ముసలిది పోలీసుకు ఏదో లంచం ఇచ్చిందని అనుకుంటాడు.

నీలమణి మామిడి చెట్టు కొమ్మలు పక్కింటివారి ఆవరణలోకి విస్తరించాయి. ఒక రోజు మధ్యాహ్నం పక్కింటి వాళ్ళ పిల్లలు ఆ చెట్టు కొమ్మలకు ఉయ్యాల వేసుకుని ఊగుతుంటారు. అప్పుడు నీలమణి వారిని చూస్తాడు. తన చెట్టుకు ఉయ్యాల వెయ్యమని ఎవరు చెప్పారని వాదిస్తు పక్కింటి వారి ఇంటి గేటు తీయబోయాడు. పక్కింటి పిల్లలు మా ఇంట్లోకి అడుగు పెడితే తంతామని హెచ్చరిస్తారు. ఆ ఇంటి పెద్దలను బయటకు పిలిచి మామిడిచెట్టుకు వేసిన ఉయ్యాల తీసెయ్యమని చెబుతాడు. కాని వాళ్లు మా ఇంటి ఆవరణలోకి మీ చెట్టు వచ్చింది కాబట్టి పిల్లలు ఊగుతున్నారు నీ సొమ్మేమన్న పోయిందా అని వాదులాడుతారు. అక్కడ గొడవ ముగిసిన తర్వాత రచయిత ఇంటికి వస్తాడు.నీలమణి రచయిత దగ్గరకు వెళ్లి పోలీసు రిపోర్టు ఇద్దాము నీకెవరయినా పోలీసువాళ్ళు తెలుసా అని అడుగుతాడు. నీవు పని చేసేది పోలీసు ఆఫీసులోనే కదా అంటాడు. రచయిత తనకు పోలీసులెవరు తెలియదని చెబుతాడు. తాను పనిచేసేది మెజిస్ట్రేట్ కోర్టులో గుమస్తా ఉద్యోగిగా పనిచేస్తున్నానంటాడు. అయితే నీకు ప్లీడర్లైనా తెలిసుంటుంది కదా అని అడుగుతాడు. తను ఆ ఉద్యోగంలోకి కొత్తగా వచ్చానని ఒకరిద్దరు తెలుసని చెబుతాడు. వాళ్లు మంచి వెదవలేనా సలహాకూడ ఫీజు అడగరు కదా అంటాడు నీలమణి.

 ISBN : 978–93–5777–746–9

ఏమో నేనేం చెప్పగలనని రచయిత చెబుతాడు. చివరకు ఆ పనిని రచయితకు ఒప్పజెప్పుతాడు. ఆ ప్లీడర్లు ఏం చెప్పారంటే అసలు నీలమణి చెట్టు కొమ్మలు పక్కింటి ఆవరణలోకి వెళ్ళకూడదు. వాళ్ళు ఆ చెట్టు కొమ్మలను కొట్టిపారేసి ఆకుల్తోసహా నీలమణి ఇంట్లోకేసినా వారిది తప్పుకాదని చెబుతారు. అప్పుడు నీలమణి కూడా భయపడుతాడు. వాళ్లు కొమ్మలు కొట్టేస్తారేమోనని రెమ్మలు తీసేస్తే సగం చెట్టు అటు వైపే ఉంది. కాబట్టి మామిడి కాయలుండవే అని బాధ పడతాడు. నీలమణి పనిమనిషి రేపు పక్కింటి వాళ్లు ఏదో అల్లరి చెయ్యాడానికి వస్తారని బజారులో అనుకుంటున్నారని చెబుతుంది.

మర్నాడు సాయంకాలం రచయిత ఇంటికొచ్చేటప్పటికి ఇంట్లో నీలమణి లేదు. రోజు గుమ్మం దగ్గర కుర్చీలో కూర్చుని పాపపులోకాన్ని తీవ్రంగా పరీక్షించడం అతనికి అలవాటు. ఆ రోజు మాత్రం సీట్లో లేడు. ఇళ్ళంతా నిశ్శబ్దంగా ఉంది. ఏదో అయిందిరా అనుకుంటు తన గది తలుపు తెరిచాడు. తలుపులు తెరిచిన శబ్దం విని నీలమణి భార్య బయటకు వచ్చింది. నీలమణిగారేది అని అడిగితే నాకు నోట మాట రావడం లేదందావిడ. ఏం? ఏం జరిగిందన్నాడు. ఖునీలు జరిగిపోవలసిందని ఆమె చెప్పింది. మధ్యాహ్నం మా పిల్లి పక్కింటి వాళ్ళ ఇంట్లోకి వెళ్లిందని దాని కాళ్ళు విరిచారు. వాళ్ళ ఇంటివైపు పోయిన మామిడిచెట్టు కొమ్మల్ని కొట్టేసి మామీద కేసు పెట్టడానికి పోలీస్టేషన్‌కు వెళ్ళారు. ఆ పిల్లి ఏమి చేసింది అది కుర్రోమొర్రోమంటుంటే నాకు నిద్ర కూడా రావడం లేదంది ఆమె. ఈ వ్యవహారం ఎలాగు మాకోర్టుకొచ్చేటట్లుందని రచయిత తన గదిలోకెళ్ళి పడుకుంటాడు. అర్ధరాత్రి ఎవరో తలుపు తట్టి కేకవేశారు. ఎవరా అని చూస్తే ఇంటికిరమ్మని టెలిగ్రాం వచ్చింది. పొద్దున్నే తన ఊరికి బయల్దేరుతాడు. మూడు రోటుల పాటు సొంత ఊర్లో ఉండిపోవసివచ్చింది ఇంటి దగ్గర పని పూర్తికాకపోవడంతో నాల్గవ రోజు పొద్దున్నే తిరిగి వస్తాడు.

సొంత వ్యవహారంతో పడిపోయి మామిడి చెట్టు తగువు గురించి పుర్తిగా మర్చిపోయాడు. బండిదిగి రిక్షా ఎక్కి నీలమణిగారింటి ముందు దిగి, రిక్షా వాడికి డబ్బులిచ్చి పంపించేసి, సంచి చేత్తోపట్టుకుని పొరపాటున మరో ఇంటికి వచ్చేనా అనుకున్నాడు. కాదు నీలమణి గారిల్లే అని నిర్ఘాంతపోతాడు. కొంతసేపు అలాగే నిలబడ్డాడు.

తర్వాత లోనికి వెళ్ళి నీలమణిని కేకవేసి పిల్చి అడిగితే నీలమణి జరిగిన విషయం చెబుతాడు. మామిడిచెట్టు వల్ల కోర్టుకెళ్లి చివరకు ఇంటి ఆవరణలో ఉన్న మామిడిచెట్టును తొలగించాల్సి వచ్చిందని వాపోతాడు. నీలమణి గుండులాగా ఇళ్ళంతా బోడిగా బోసిపోయింది. మామిడి చెట్టును కొట్టేయడం వల్ల ఆ ఇంటి ఆవరణం ముందు భాగం శ్మశానంలాగా మారిపోయింది. కొమ్మలన్ని ముక్కలు ముక్కలై పోయాయి. చెట్టంతా తుండ్లు, తుండ్లుగా తెగిపోయింది. ఆకులన్ని రాలి ఎండి గాలికి ఎగురుతున్నాయి. ఇళ్ళంతా కళావిహీణంగా దుర్భరంగా మారింది. ఆ వీధిలో ముసలమ్మ ఏ ఎండకో పోయుంటుంది. ఆ మర్నాడే రచయిత ఇల్లు ఖాలీ చేసి వెళ్ళిపోతాడు.

**ఆధార గ్రంధాలు :**

1. రావిశాస్త్రి నవలానుసారం –డా॥టి.శ్రీకృష్ణ
2. మామిడిచెట్టుకథ – రావిశాస్త్రి